నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 24 డిసెంబరు 2024 | పేజీలు 8



8 లో...

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి 'సూర్య'



## యు నెక్స్ ఎంప్లాయిబిలిటీ శిక్షణ తరగతులు పూర్తి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ సెకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ కాలేజీలో గత నెల రోజులుగా బెంగళూరుకు చెందిన ఉన్నతి ఆధ్వర్యంలో యునెక్స్ట్ శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది ఆంగ్లభాషపై పట్టు జీవన నైపుణ్యాలు నైతిక విలువలు, డిబేట్, పబ్లిక్ స్పీకింగ్, ఇంటర్వ్యూలు, సైకాలజీ, పర్సనాలిటీ డెవలప్మెంట్ గురించి సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్, చేంజ్ మేకర్ కె రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ లక్ష్మీ, సివిల్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ వీరేంద్రనాథ్, ఈ ఈ ఈ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ ప్రశాంత్ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: గ్రామ వ్యవసాయ సహాయ కులు రైతులకు అందుబాటులో ఉండి వారికి కావలసిన సూచన సలహాలు అందించాలని బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై రామకృష్ణ సూచించారు. సోమవారం డివిజన్ పరిధిలోని వి.ఏ.ఏ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పనిచేస్తున్న వ్యవసాయ సహాయ కులు రైతులు వద్ద నుంచి 2024-25 సంవత్సరాల పిఎం పసల భీమా లోన్ తీసుకున్న వారిని ప్రీమియం చెల్లించే విధంగా వారిని చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సయ్యద్ అక్తర్ హుస్సేన్, ఏరువాక కేంద్ర బాపట్ల కోఆర్డినేటర్ డాక్టర్ బాల మురళి నాయక్, రేపల్లె ఏ డి ఏ ఆర్ విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు



రేపల్లే, మేజర్‌న్యూస్: గుంటూరు బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ వారి ఉత్తర్వులు మేరకు వినియోగదారులకు బిఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు అందుబాటులోనికి రానున్నట్లు బిఎస్ఎన్ఎల్ జే టి ఓ అప్పారావు తెలిపారు. రేపల్లె పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద బిఎస్ఎన్ఎల్ మెగా మేళ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోదారులకు బిఎస్ ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు వాటి వల్ల కలిగే ప్రయో జనాలు ఫైబర్ రోమింగ్ గురించి వివరించారు రాబోవు రోజులలో 500 టీవీ ఉచిత చానల్స్ గురించి నూతనము గా అమలు కానున్న ప్లాన్లు వాటి వివరాలు గురించి వినియోగదారులకు జే ఈ గోపి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



రేపల్లే, మేజర్‌న్యూస్: జీసస్ ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ అందరూ అలవర్చుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసరి వెంకట గోపాలరావు కోరారు సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. క్రిస్మస్ అంటే ప్రేమ, దయ, కరుణ. మనమేంటో ఇతరులకు తెలియ జెప్పడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ సభ్యులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు భరోసా కల్పించిన ఎస్పీ తుషార్‌డూడి



బాపట్ల, మేజర్‌న్యూస్: అర్జీలను చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అర్జీ దారులకు భరోసా కల్పించారు. డిసెంబర్ 23న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారులతో ముఖాముఖీ మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన అర్జీ దారుల సమస్యలు చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా చట్ట పరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అర్జీల పై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి నివేదించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ ఉప్పు శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పేదల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు: మేరుగ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీల ధరలతో పేదల నడ్డి విరుస్తున్నారని అన్నారు బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మేరుగు నాగార్జున. బాపట్ల పట్టణం రథం బజార్ లో గల కోన చాంబర్ బాపట్ల నియోజకవర్గ కార్యాలయం నందు పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసన కార్యక్రమం డిసెంబర్ 26న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద ప్రజల తరుపున నిరసన, ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి కరెంటు షాజీలు తగ్గించాలని వినతి పత్రం అందజేయనున్న కార్యక్రమ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచను ఇంకా తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోనే ప్రజలపై రూ. 15,485,36 కోట్లు భారం మోపాడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. చంద్రబాబు మోసాన్ని ఎండగడుతూ ప్రజలతో కలిసి వైయస్ఆర్ సీపీ నాయకులు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో నిరసన తెలియజేస్తామన్నారు. తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన విద్యుత్ బాదుడును వెనక్కి తీసుకోవాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన చార్జీలు నిలిపివేయాలని, ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు యడం బాలాజీ, వరికూటి అశోక్ బాబు, ఈవురి గణేష్, బాపట్ల పట్టణ మండల అధ్యక్షులు మాజీ ఎంపిటీసీలు జడ్పీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు డా.పిచ్చయ్యకు ఘన సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాదిలికొండపల్లెలో హిందీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని శాఖా గ్రంథాలయం వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రవీంద్రారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పిచ్చయ్య చేసిన సేవలు అభినందనీయమని ప్రశంసించారు. అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు దుశ్శాలువాలతో, పూలమాలలతో,పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూపారెడ్డి, గ్రంథ పాలకులు ప్రసన్న కుమారి, పాతాళ నాగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ శివాపురం ఆంజనేయులు,యోగాగురువు నారాయణారెడ్డి, రామిరెడ్డి, రంగయ్య, ఓబులేసు, నర్సిరెడ్డి, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సమాజసేవకు బంగారు నంది పురస్కారం




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: సమాజ సేవకులకు సార్డ్స్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ లక్మి తోడేటికి జాతీయ బంగారు నంది అవార్డు గత ఆదివారం హైద్రబాద్ రవీంద్ర భారతిలో నేషనల్ హ్యూమాన్ రైట్స్ వల్లూరి ఫౌండేషన్ వారు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఇరవై సంవత్సరాల సమాజ సేవలో ఇది నాలుగోవ నంది అవార్డుగా తీసుకోవాటం సంతోషంగా ఉందని ఆమె అన్నా రు. ప్రజలకు సంతృప్తికరమైన సేవలందించినప్పుడే ఉద్యోగి ప్రతిభ తెలుస్తుందని.. ప్రతీ ఉద్యోగి తనలో ఉన్న ప్రతిభకు విజానాన్ని కూడా జోడించి ప్రజలకు సేవలు అందించడం ద్వారా ఇలాంటి గౌరవం దక్కుతుందన్నారు. ప్రతి ఉద్యోగి తాను అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలందిస్తూ తన ప్రగతి బాటలు వేసుకోవాలన్నారు. ప్రజలతో సంబంధాలు నెలకొల్పుకుంటూ ముందుకు పోవాలని అప్పుడే మనపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు.

# సహిత విద్యపై ఓరియంటేషన్ ప్రోగ్రాం



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు(1&2) ఒకరోజు అవగాహన, శిక్షణ కార్యక్రమమును ప్రభుత్వ పాఠశాల( బాలికలు) నందు సోమవారము జిల్లా సహిత విద్యా సమన్వయకర్త, సమగ్ర శిక్ష జ్యోత్స్న అధ్యక్షతన నిర్వహించారు. సహిత విద్య ప్రాముఖ్యత, సహ విద్యను అభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, పథకాలు మరియు దివ్యాంగ విద్యార్థులను గుర్తించటం పాఠశాలలో చేర్పించడం సమగ్ర శిక్ష ద్వారా అందిస్తున్న రవాణా బత్యాలు, ఎస్కార్ట్ అలివెన్సు, సదరమ్ ధ్రువీకరణ పత్రాలు పొందటం గురించి రాష్ట్ర పథక పరిశీలకులు మల్లికార్జున్ సవివరంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం డ్రాప్ బాక్స్ నందిలి పిల్లల భౌతిక స్థితిగతులను క్షేత్రస్థాయిలో క్రాస్ వెరిఫికేషన్ చేయడం, వీటికి సంబంధించిన సహేతుక కారణాలను గుర్తించి నమోదు చేయాలని రాష్ట్ర పథక పరిశీలకులు గీత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా యు డైస్ ప్లస్ లా ఎలా చేయాలో పాఠశాల స్థాయిలో, మండల స్థా యిలో అనేది సమగ్రంగా వివరించడంతోపాటు ఏ ఎల్ ఎస్ విభాగం ద్వారా వివిధ జిల్లాల్లో అమరవుతున్న కార్యక్రమాలు ఎన్.ఆర్.ఎస్.టి.సి, సీజనల్ హాస్టల్స్, రావణ భత్యం ఆర్ ఎస్ టి లు గురించి మండల విద్యాశాఖ అధికారులకు అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, ప్రభుత్వ డెఫ్ పాఠశాల సిబ్బంది, సమగ్ర శిక్ష సెటోరియల్, ఏఏఎల్ఎస్ సమన్వయకర్త సత్యసాగర్ పాల్గొన్నారు.

## అత్తోట హార్దీకు యాక్ట్ ఆధ్వర్యంలో సన్మానం



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఇటీవల న్యూఢిల్లీ లో జరిగిన అంతర్జాతీయ అబాకస్ పోటీలలో బాపట్ల జిల్లా కొల్లూరుకు చెందిన అత్తోట హార్ది ఛాంపియన్ ట్రోఫీ సాధించినారు. సోమవారం సాయంత్రం కొల్లూరు లో జరిగిన ఒక కార్యక్రమంలో కొల్లూరు మండల తహసీల్దార్ బి. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఛాంపియ న్ అత్తోట హార్ది కు ఘన సన్మానం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



కొల్లూరు మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. కొల్లూరు మండలం అనంతవరానికి చెందిన అభిషేక్, కోటేశ్వరరావులు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సోమవారం అభిషేక్కు రూ.96,274, కోటేశ్వరరావుకు రూ.54,450ల చెక్కును అందజేశారు.

## ఎన్ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ పాస్టర్లకు దుస్తులు పంపిణీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: క్రిస్మస్ సందర్భంగా పాస్టర్లకు దుస్తుల పంపిణీ కార్యక్రమంను ఎన్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు నాదెళ్ల సుబ్రహ్మణ్యం, వారి కుమారుడు చంద్రమౌళిల ఆధ్వర్యంలో 100 పాస్టర్లకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని దుస్తులను పంపిణీ చేశారు. పట్టణంలోని మెయిన్ బజార్‌లో గల తన కార్యాలయంలో దుస్తులను ఎన్ఎస్ కార్యాలయం మేనేజర్ పూసల గాలయ్య, ఖమర్‌లు పంపిణీ చేశారు.

## వాజ్‌పేయి ప్రతి తరానికి స్ఫూర్తి

మార్కాపురం, మేజర్‌న్యూస్: భారతదేశ అత్యుత్తమ ప్రధానమంత్రుల్లో ఒకరిగా, సుపరిపాలనకు ఆద్యులు, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి ఒకరని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. రేపు వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఏలూరి.. వాజ్‌పేయి గొప్ప పరిపాలకుడే కాకుండా గొప్ప వక్త అని కొనియాడారు.. వాజ్‌పేయి జన్మదినమైన డిసెంబర్ 25న 'సుపరిపాలన దినోత్సవం'గా జరుపుకోవడం మనందరి బాధ్యత అన్నారు. మూడు సార్లు అధికారంలోకి వచ్చిన వాజ్‌పేయి ప్రభుత్వం సుస్థిర పాలనను అందించడమే కాకుండా అనేక సంస్కరణలను చేపట్టారని విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించారని గుర్తుచేశారు.

# రైతు నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడండి: వెంకయ్య

## కలెక్టరేట్ వద్ద రైతు సంఘాలు నిరసన, జీవో కాపీలు దగ్ధం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రకాశం భవన్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జయంతి బాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రావుల వెంకయ్య మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మార్కెటింగ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న అన్ని రైతు సంఘాలు, వేదికలతో చర్చలు, రైతులతో సంప్రదింపులు జరపాలని సుప్రీంకోర్టు కూడా కోరింది. రైతు సంఘాలతో చర్చలు జరపడం, రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడడం, ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేతను ఆపండి, నోయిడా - గ్రేటర్ నోయిడా రైతులందరినీ లక్సర్ జైలు నుండి విడుదల చేయండి, జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోండి, వెంటనే అన్ని రైతు సంస్థలతో చర్చలు జరపండి. డిసెంబర్ 9, 2021 నాటి లేఖలో అంగీకరించిన విధంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక,ప్రజా సంఘాల జిల్లాసమితి ద్వారా డిమాండ్ చేసిందన్నారు. కార్యక్రమానికి ముందుగా నూతన మార్కెటింగ్ చట్టానికి సంబంధించిన జీవో కాపీలని తగులబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమారెడ్డి, వీరారెడ్డి, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టి పార్టీ వెంకటేశ్వర్లు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే సుబ్బారావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సర్దార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు చావలి సుధాకర్, సిఐటియు నాయకులు కొండారెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ప్రజా సంఘాల నాయకులు పిన్నిక శీను, లెనిన్, చీకటి శ్రీను మొదలగు నాయకులు పాల్గొన్నారు.






# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆర్.సి.యం యూత్ నీలం పాలెం వారి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మణి బాబు, ఐఎంఏ సెక్రటరీ, ఫాదర్ డి.ఎస్ పాల్, విచారణ గురువులు, ఎల్ తిరుపతి రెడ్డి, కీర్తి మెడికల్ స్టోర్ ఎండి, సిబి మైఖేల్, కొండ్రు రవి, ఎలిజిబెత్, రమేష్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి క్రిస్మస్ కేకును కట్ చేశారు. చిన్నారి పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమం తర్వాత ఆర్‌సిఎం యూత్ వారు అతిథులను ఘనంగా సత్కరించారు. విచ్చేసిన అందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆర్‌సిఎం యూత్ నీలం పాలెం వారు నిర్వహించారు.

**శ్రీచైతన్య కాలేజీలో సెమీ క్రిస్మస్ వేడుకలు**

శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు క్రీస్తు ప్రేమతో నడవాలంటే పిలుపు స్థానికంగా విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల డీన్ రామకృష్ణ ప్రిన్సిపల్ వెంకయ్య విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులను సన్మానించి మంచి భవిష్యత్తులో ర్యాంకులు సంపాదించాలని అందరూ ఘనంగా క్రిస్మస్ జరుపుకోవాలని ప్రపంచంలో అతిపెద్ద పండగ క్రిస్మస్‌ను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరాంజనే యులు, ఇతర మిత్రులు పాల్గొన్నారు.

**దొనకొండలో...**

ఫాస్టర్ కుటుంబాలకు అన్ని వేళ్ళాల అండగా ఉంటామని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్థానిక దొనకొండలో యర్రబాలెం గ్రామ రేషన్ డీలర్ మోడీ ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటారు కానీ ప్రపంచమంతా కలిసి జరుపుకునే పుట్టినరోజు ఏసుక్రీస్తు పుట్టినరోజు అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన బాటలో నడవాలని అన్నారు.

అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి పాస్టర్లకి బట్టలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండమంజులూరులో రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ







పంగులూరు, మేజర్‌న్యూస్:మండలంలోని కొండ మంజులూరు గ్రామంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. 2.40కోట్ల రూపాయల వ్యయంతో సర్వాంగ సుందరంగా గుడి పునర్నిర్మాణం జరిగింది. స్వామివారి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి విగ్రహాలను, దేవాలయ ధ్వజస్తంభం, ఆంజనేయస్వామి, గరుడ విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేలాదిగా హాజరైన భక్తుల గోవిందా నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది. వందలాదిమంది భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించి మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాన్ని గొట్టిపాటి హర్షవర్ధన్ కు ఆలయ పూజారులు అందజేశారు. వైసీపీ సీనియర్ నాయకులు వై వి సుబ్బారెడ్డి, ఆ పార్టీ అద్దంకి నియోజకవర్గం ఇన్చార్జి హనిమిరెడ్డి, ఆయన సోదరుడు నరసింహారెడ్డి స్వామివారిని దర్శించి పూజలు చేశారు.

తెలుగుదేశంపార్టీ నాయకులు, మాజీ సర్పంచి చింతల సహదేవుడు, బత్తుల వెంకటరావు, జాగర్లమూడి భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



కంభం, మేజర్‌న్యూస్: కంభం ప్రొవిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రకాశం జిల్లా డిస్టిక్ ప్రొబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ షేక్ కాజా మొయిద్దీన్ ఆదేశాల మేరకు కంభం ప్రొఫెషనల్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బందితో కలిసి బేస్తవారిపేట మండలంలోని మోక్షగుండం గ్రామం వద్ద ఖాజీపురానికి వెళ్ళు క్రాస్ రోడ్డు వద్ద ఇద్దరు వ్యక్తులు ఒక స్కూటీ మీద ముందర భాగాన ఒక తెల్లటి గోతాము సంచిని కలిగి ఉండి అంతటా సదురు ఇద్దరు వ్యక్తులు యూనిఫాంలో ఉన్న ఎక్సైజ్ అధికారుల రాకను గమనించి తమ వాహనమును వెనక తిప్పుకొని పారిపోవటానికి ప్రయత్నించుచుండగా అంతట కంభం సీఐ కొండా రెడ్డి వారి సిబ్బంది సహాయంతో సదరు వాహనాన్ని, ఇద్దరు వ్యక్తులను నిలుపుదల చేయడం జరిగింది. అంతట కంభం సిఐ కొండా రెడ్డి మధ్యవర్తుల సమక్షంలో సదరు తెల్లటి గోతం సమితినే పరిశీలించగా అందులో మొత్తం 54 (750యంయల్) పరిమాణం కలిగిన గోవా మద్యం సీసాలు కనుగొనడం జరిగింది. అంతటా సదరు ఇద్దరు వ్యక్తుల పేర్లు తిరుమలయ్య, కిషోర్ కొమరోలు గ్రామం అని చెప్పడం జరిగింది. అంతటా సదరు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి దగ్గర ఉన్న ప్రాపర్టీని, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. ఈ దాడులలో కంభం ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి, వారి సిబ్బంది అయినా రంగారావు, షంషీరు, పోలీస్‌లు బాషా, నాగేశ్వరరావు, సుబ్బరాయుడు, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలు అందించాలి

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో సయ్యద్ బాషా




కొరిశపాడు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనలో, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ప్రత్యేకశ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉందని బాపట్ల జిల్లా డిస్టిక్ ఇంటిగ్రేటెడ్ ప్రివెన్షన్ ఆఫ్ హెచ్ఐవి ఎయిడ్స్ (దిష)క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ జానీబాషా పేర్కొన్నారు. సోమవారం కురిసిపాడు మండలం మేదరమెట్లలోని హెల్ప్ టిఐ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన కొరకు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్న అవుట్ రిచ్ వర్కర్స్, పీర్ ఎడ్యుకేటర్స్ ఈఎన్ఎం, ఎంఈఏలకు, హెల్ప్ టిఐ నాలుగు మార్టూరు అద్దంకి, నాగులప్పలపాడు, కొరిసపాడు మండలాల సిబ్బందికి ప్రోగ్రామెటిక్ మ్యాపింగ్ అండ్ పాపులేషన్ సైజ్ ఎస్టిమేషన్ ఆఫ్ హెచ్ఆర్జిస్, అండ్ క్లైన్స్ ఆఫ్ సెక్స్ వర్కర్స్‌పై ఒకరోజు సిబ్బందికి శిక్షణా తరగతి ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హెల్ప్ స్వచ్ఛందసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌వివిఎస్ రామ్మోహన్ మాట్లాడారు. సెమీ క్రిస్టమస్, నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్, హెల్ప్ టిఐ ప్రోగ్రాం మేనేజర్ డి.సి హెచ్. కోటేశ్వరావు, ఎంఈఏ టి.అనిల్ కుమార్, అవుట్ రీచ్ వర్కర్స్ కె.దుర్గా, ఎం.మాలేశ్వరి. కృష్ణవేణి, కరుణ, రూతు ఏఎన్ఎం రాధా, పిఈలు పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు

సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్: మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన ప్రముఖ వర్తకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు(యస్‌యస్‌ఆర్)ను ఆర్యవైశ్య సోదరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సాయంత్రం జరిగిన సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనంతరం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం పెద్దలు, మండల సీనియర్ల సలహాలు తీసుకుని సంఘాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు సోమిశెట్టికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా, నియోజకవర్గ ఆర్యవైశ్య నాయకులు, మండల ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజల సహకారం ఎంతో అవసరం: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని పేరంగుడిపల్లిలో రైల్వే లైన్ నిర్మాణంలో గృహాలు కోల్పోతున్న 7గురు యజమానులకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ఇంటి నివేశన స్థల పట్టాలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనిగిరి ప్రాంత ప్రజల చిరకాల కల అయిన నడికుడి, శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణ పనులు పూర్తి అయితే రవాణా సౌకర్యం మెరుగు పడడంతో పాటు కనిగిరి ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. రైల్వే నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయే వారికి ప్రభుత్వం అండగా ఉండి ఆర్థికంగా ఆదుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.కేశవర్ధన్ రెడ్డి, తహశీల్దార్ అశోక్ రెడ్డి, జనసేన నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖోలో కనిగిరికి గుర్తింపు తేవాలి: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: ఖోఖో అంటే కేరాఫ్ కనిగిరి అనేలా గుర్తింపు తేవాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పుత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్ -19 ఖోఖో పోటీలలో కనిగిరి ఎంఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. ఈ సంధర్భంగా ఎంఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి ఖోఖోలో విజేతలుగా నిలిచిన విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని సోమవారం కలిశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినులను ఎమ్మెల్యే అభినందించారు. ఖోఖో పోటీలలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# అర్జీదారుల సమస్యను పరిష్కరించాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్ : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలపై అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలు పరిష్కరించడానికి చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కార్యక్రమంలో వచ్చిన రీఓపెన్ అర్జీలకు పరిష్కారం చూపుతున్నారు కానీ ఫీడ్ బ్యాక్ బాగాలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి ప్రభుత్వం జిల్లాల వారీగా ర్యాంకింగ్ ఇస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పరిష్కరించి వాటిని స్కీన్ పై అప్లోడ్ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో ఆలసత్వం చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీ దారులను గౌరవిస్తూ వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ. విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బాపట్ల రైతు కీర్తిని నలుదిశలా చాటిన లేళ్ల



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా జాతీయస్థాయి సమగ్ర వ్యవసాయ విజ్ఞాన సదస్సు 2023 పుడమి పుత్ర పురస్కారం అందుకున్నారు లేళ్ల దేవిక వెంకట రామారావు దంపతులు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నందు వినోబా నగర్ డెవలప్మెంట్ సొసైటీ రామచంద్ర ప్రకృతి ఆశ్రమం లో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ నిర్వహించిన ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా వినూత్న వ్యవసాయానికి గుర్తింపుగా జాతీయస్థాయి సమగ్ర వ్యవసాయ విజ్ఞాన సదస్సులో బాపట్ల పట్టణం పటేల్ నగర్ వాస్తవ్యుడు లేళ్ల దేవిక వెంకట రామారావు దంపతులకు ఉత్తమ రైతు దంపతులుగా గుర్తించి పురస్కారం, ప్రశంసా పత్రం అందించారు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా బాపట్ల పట్టణంలో లేళ్ల వెంకట రామారావు దంపతులకు బాపట్ల ప్రముఖులు, బంధువులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో హైస్కూలు విద్యార్థుల ప్రతిభ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ క్రీడాపోటీల్లో జూనియర్ విభాగంలో మండల కేంద్రమైన సి.ఎస్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న బొర్రాజు విష్ణు, తొమ్మిదవ తరగతి చదువుతున్న చింతం గౌతమ్ విశేషప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసా బేగం విద్యార్థులను అభినందించి పాఠశాలకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకు వచ్చిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని రాణించాలని పాఠశాల తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వంలో రైతే రాజు



దర్శి, మేజర్‌న్యూస్: దేశానికి వెన్ను ముఖ రైతు అని దేశానికి అన్నం పెట్టె అన్నదాత కష్టం వెల కట్ట లేనిదని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని తానాచింతలలో రైతులు రైతు కూలీలతో పొలాలలోకి వెళ్లి మాట్లాడారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ రైతులను రాజును చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన వరి పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తు మనది రైతు ప్రభుత్వమని అన్నారు. మిర్చి వంటి పంటలను నిల్వ చేసుకునేందుకు దర్శి మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజను నిర్మిస్తున్నట్లు చెప్పారు. సాగర్ కుడి కాలువ చివర భూములను దర్శి ప్రాంతంలో కాల్వలు మరమ్మతులు చేసేందుకు మంత్రి రామానాయుడుతో చర్చించానని తెలిపారు. వైసీపీ నిర్లక్ష్యానికి గురైన వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. ఇటీవల మన మంత్రులు ప్రాజెక్టును సందర్శించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మహిళ రైతులతో ముచ్చటించి వారి సాధక బాధలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలుసుకున్నారు.

**రైతుల కష్టం వెలకట్టలేనిది**

రైతుల రుణం తీర్చుకోలేనిది మా ప్రతి రోజూ నీదే రైతన్నఅని అన్నారు. అన్నదాత బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని బలంగా నమ్మే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి రైతుల ఆస్తులు దోచుకోవాలనుకుంది. భూముల రక్షణ కోసం ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చాం అన్నారు. ఈ సందర్భంగా రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలను గొట్టిపాటి లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భూసమస్యలకు రెవెన్యూ సదస్సులతో శాశ్వత పరిష్కారం



మార్కాపురం, మేజర్‌న్యూస్: గత వైకాపా పాలకులు చేసిన రెవిన్యూ తప్పిదాల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మండలంలోని గోగులదిన్నె గ్రామంలో రెవిన్యూ సదస్సుల్లో పాల్గొని ప్రజల నుండి అర్జీలను తీసుకొని కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రెవిన్యూ శాఖలో జరిగిన తప్పులను సరి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచించి ఈ రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేశారు అని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలను స్వీకరించిన అర్జీలలో కొన్నిటికి తక్షణ పరిష్కారం చూపిస్తామని, కొన్నిటికి 45 రోజులలో రెవిన్యూ అధికారులు ఎంక్వయిరీ చేసి పరిష్కారం చూపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, ప్రజలు, అర్జీదారులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ ఇంటిపై దాడి రేవంత్‌రెడ్డి కుట్ర



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సినీ నటుడు అల్లుఅర్జున్ ఇంటి మీద రేవంత్ రెడ్డి అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు.సిఎం రేవంత్రెడ్డి కులాల మధ్య విభజ చూపడం సరికాదని,తెలుగు యూనివర్సిటీ కి పొట్టి శ్రీరాములు పేరు తొలగించి,సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టిన రేవంత్ రెడ్డి, 1969 తెలంగాణ ఉద్యమంలో 369 మంది తెలంగాణ కోసం పోరాడుతున్న ఉద్యమకారులను కాల్చి చంపిన అప్పటి సిఎం కాసు బ్రహ్మానంద రెడ్డి పేరు తో ఉన్న కాసు బ్రహ్మానంద రెడ్డి పార్క్ పేరు ను తొలగించ లేదు,కనీసం బ్రహ్మానంద రెడ్డి విగ్రహాన్ని కూడా తొలగించే ప్రయత్నం చేయలేదని శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ లో లక్ష ఎకరాల భూమిని కబ్జా చేసి, అధికారం కోసం 400 మంది అమాయక ప్రజల హత్య కు కారకుడైన,హైదరాబాద్ ను పాకిస్తాన్ తో పోల్చిన వైయస్ రాజశేఖర రెడ్డి నాకు ఆదర్శం అని సిఎం రేవంత్ రెడ్డి చెప్పడం తెలంగాణ కు అవమానం కాదా అని రేవంత్ రెడ్డి ని శ్రీనివాసరావు ప్రశ్నించారు.తెలంగాణ కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేసిన చరిత్ర సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ కు ఉన్నదని శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంధ్య సినిమా హాలు వద్ద తొక్కిసలాట అల్లు అర్జున్ ప్రేరేపించినది కాదు,బనా మరణించిన రేవతి కుటుంబానికి తక్షణమే కోటి రూపాయల ఇవ్వాలని, శ్రీతేజ్ భవిష్యత్తు భాద్యత తీసుకోవాలని అల్లు అర్జున్ ను శ్రీనివాసరావు కోరారు. సిఎం కులవివక్ష సరి కాదని, అందరిని సమానంగా చూడాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# రద్దు చేసిన మెడికల్ కళాశాల నిర్మాణాన్ని కొనసాగించాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రకాశం మార్కాపురంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసి నిర్మాణం కొనసాగిన మెడికల్ కళాశాలను రద్దు చేసి ప్రైవేట్ భాగస్వామ్యంలో ఏర్పాటు చేయాలని చూస్తున్న ఎన్డీఏ ప్రభుత్వ చర్యలు మంచిది కాదని మార్కాపురం మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ నాయకులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మార్కాపురం రెవిన్యూ డివిజన్ ప్రాంతమైన గిద్దలూరు, ఎర్రగొండపాలెం మార్కాపురం నియోజకవర్గాలలో అత్యధికంగా చెంచు గిరిజనులు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు వైద్యానికి నోచుకోక ఇబ్బందులు పడే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి పూర్తికావస్తున్న నూతన మెడికల్ కళాశాలను రద్దు చేసి ప్రజల ఆశలపై నీళ్లు చల్లడం మంచిది కాదని వారు తమ వినతి పత్రం లో పేర్కొన్నారు. జిల్లా ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రిలో ఓపీల సంఖ్య విపరీతంగా పెరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని మెడికల్ కళాశాల ఆవశ్యకతను గుర్తెరిగి రద్దయిన మెడికల్ కళాశాలను పున ప్రారంభించాలని, లేనిచో మెడికల్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూ తమ ఆందోళన ఉధృతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ అందె నాసరయ్య, కోకన్వీనర్ డీకేఎం రఫీ, కమిటీ సభ్యులు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్, ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ రెహనా ఖాన్, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దగ్గుపాటి తదితరులు పాల్గొన్నారు.

# రాళ్లపాడు నిధులేమయ్యాయి: ఎమ్మెల్యే ఇంటూరి

**గత పాలకుల నిర్వహణ లోపం వల్లే ప్రాజెక్టుకు ఈ పరిస్థితి**

**ఉదయం వైసీపీ కార్యాలయంలో కేక్ కటింగ్‌లు సాయంత్రం అభివృద్ధి కమిటీ అంటే కుదరదు**



కందుకూరు, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వంలో రాళ్లపాడు ప్రాజెక్ట్ నిర్వహణ కోసం కేటాయించిన నిధులు ఏమయ్యాయి? అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశ్నించారు. గత పాలకుల నిర్వహణ లోపం వల్లే ప్రాజెక్టుకు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టుపై రైతులకు ఎటువంటి అపోహలు వద్దని రాళ్లపాడు రైతుల చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించే బాధ్యతను కందుకూరు శాసనసభ్యులుగా నేను తీసుకుంటానని రైతులకు భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టు నిర్వహణ మరి అద్వానంగా ఉందని. ప్రాజెక్ట్ నిర్వహణ కోసం 2001,2022-23 సంవత్సరంలో వచ్చిన నిధులతో ఎటువంటి పనులు చేయకుండానే గత ప్రభుత్వ నాయకులు దోచుకుని ప్రాజెక్టును ఈ పరిస్థితికి తీసుకు వచ్చారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ ప్రభుత్వం రైతులకు అంకితభావంతో పని చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. పరిస్థితిని ఏప్పటికప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో రైతులు పంటలు ఎండిపోకుండా నీరు అందించాలని, రైతుల కోసం ఎంత ఖర్చు పెట్టడానికైనా ఈ కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు.

**ఉదయం వైకాపాతో కేక్ కటింగ్ రాత్రికి అభివృద్ధి అంటే కుదరదు**

అభివృద్ధి కమిటీకి తాను వ్యతిరేకం కాదని ప్రజలకు మంచి చేయటానికి తాను ఎప్పుడూ ముందు ఉంటానని, కానీ ఉదయం వైసీపీ కార్యాలయంలో కేక్ కటింగ్‌లతో సాయంత్రం అభివృద్ధి కమిటీ అంటే ప్రజలు ఎలా నమ్ముతారని ఎమ్మెల్యే విమర్శించారు. అభివృద్ధి విషయంలో సలహాలు ఇవ్వండి స్వీకరిస్తాము, అంతేకానీ ప్రజలలో తనమీద లేనిపోని అపోహలను సృష్టించవద్దని అభివృద్ధి కమిటీకి సూచించారు. గత నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలను వివరించామని ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నందువలన కందుకూరు పట్టణానికి ఉత్తరం వైపుగా బైపాస్ మంజూరు కొరకు నిధులు మంజూరు చేయమని కోరగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కందుకూరు నియోజకవర్గం లో హార్టికల్చర్ యూనివర్సిటీ శాశ్వత భవనాలకు నిర్మించాలని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.కందుకూరు నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నెల్లూరు జిల్లా నుంచి తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే హామీని త్వరతగతిన అమలయ్యే విధంగా చూడాలని కోరామని తెలిపారు. కందుకూరు నియోజకవర్గం రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ పనులను గత తెలుగుదేశం పార్టీలో ప్రతిపాదించగా తరు వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఇటువంటి నిధులు మంజూరు చేయలేదని విషయాన్ని ముఖ్యమంత్రి తెలియజేయగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కేసులు వల్ల మున్సిపాలిటీకి నష్టం**

కందుకూరు మున్సిపల్ ఎలక్షన్లు గత 2007 సంవత్సరంలో జరిగాయని అప్పటి నుంచి పురపాలక సంఘానికి ప్రతి సంవత్సరం వచ్చే రెండు కోట్ల ప్రభుత్వ నిధులను కోల్పోవాల్సి వస్తుందని దీనికి పరిష్కారంగా ముందడుగు వేసి కేసులు వేసిన వారితో మాట్లాడి కేసు ఉపసంహారణ చేసుకునే విధంగా ప్రయత్నించి, ఎన్నికలు జరిపి పురపాలక సంఘ అభివృద్ధికి కొరకు చిత్తశుద్ధితో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు షేక్ రఫీ రాయపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ




దర్శి, మేజర్‌న్యూస్: క్రీస్తు మార్గం అనుసరణీయం అని ప్రతి ఒక్కరు ప్రభువు అడుగు జాడల్లో నడవాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా సోమవారం దర్శి పట్టణం, కురిచేడు రోడ్‌లోని పి.టి.ఎస్ కళ్యాణ మండపంలో పాస్టర్లు క్రీస్తు సేవకులకు పలువురు క్రైస్తవుల ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో దర్శి తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ యేసుక్రీస్తు గొప్పతనాన్ని, విశ్వప్రపంచం గెలిచిన ఏసుక్రీస్తు కష్టాల నుండి సుఖాల వైపు, అనారోగ్యం నుండి ఆరోగ్యం వైపు, అశాంతి నుండి శాంతి వైపు దుఃఖంలో ఉన్న వారికి ఆనందాన్ని పంచిపెట్టే క్రీస్తు సందేశాన్ని విస్తృతం చేయాలని ఆమె కోరారు. నియోజకవర్గంలోని 600మంది పాస్టర్ దంపతులకు బట్టలను గొట్టిపాటి లక్ష్మి పంపిణి చేశారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, పిడతల నేమీలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి నియోజకవర్గం పాస్టర్ల దంపతులు, వివిద హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు

**హాజరైన మంత్రి డా.స్వామి, కలెక్టర్ అన్సారియా**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్రీస్తు బోధనలు ఆచరణీయమని, పాపుల రక్షణ కోసం, శాంతి సందేశం కోసం దైవ దూతగా వచ్చి ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు సోమవారం సాయంత్రం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమిక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి పార్థసారథి, రెవ్. ఐజాక్ బాబు, రెవ. పి. విలియం కేరి, రెవ్. టి. ప్రేమ్ చంద్, రెవ. కె. సామ్రాట్, బిషప్ కె. నతానియల్, ఫాదర్ డి. ఎస్. పాల్, వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డాన్స్ అకాడమిని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సోమవారం ఒంగోలులో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా 25వ డివిజన్ రంగారాయుడు చెరువు నందు ఎస్ఆర్ డాన్స్ అకాడమీని ప్రారంభించారు. ముందుగా నిర్వహకులు సాదర స్వాగతం పలికారు.

**దశదినకర్మలో....**



అనంతరం ఒంగోలు నగరంలోని 39వ డివిజన్ ప్రగతి నగర్‌లో కూనంనేని నాగార్జున దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొ న్నారు. నగరంలోని 37వ డివిజన్ నందు నంబూరి కృపానందం భౌతికకాయానికి నివాళులు అర్పించారు. నగరంలోని 19వ డివిజన్ నందు నాగులూరి కిరణ్ భౌతికకాయానికి నివాళుర్పించారు. ఎమ్మెల్యే దామచర్ల వెంట ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో ఎమ్మెల్యేలు జనార్ధన్, విజయ్‌కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతనూతల పాడులో టిడిపి నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, రామలక్ష్మి దంపతుల కుమారుడు అజయ్ కుమార్, కోడలు వెంకట జ్యోతిల వివాహ వేడుకలలో నూతన వధూవరులను సంతనూతలపాడు, ఒంగోలు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్, దామచర్ల జనార్ధన్ రావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, జిల్లా టిడిపి నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, సంతనూతల పాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు ఆశీర్వదించారు. సంతనూతల పాడు కేంద్రంలో టిడిపి నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు కుమారుడు అజయ్ కుమార్ వివాహం ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, సంతనూతలపాడు టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, డీసీ సంఘం అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, మాజీ సర్పంచ్ చెరువు సంఘం అధ్యక్షులు మన్నం రంగనాయకమ్మ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఏం. ఫణేంద్ర, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి టి.నరసింహారావు, నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, మండల టిఎన్టియుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, బాపట్ల పార్లమెంట్ టిఎన్టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఆర్.వి.సురేష్ బాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

# 'సూర్య' దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సూర్య దినపత్రిక జిల్లా మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులకు అధికారులకు వార్తల రూపంలో తెలియపరుస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న పేపర్ సూర్య పేపర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, తదితర నాయకులు, దర్శి నియోజకవర్గ ఐదు మండలాల రిపోర్టర్లు నరసింహారావు, రాజేష్, వెంకట్రావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మణికేశ్వరం ఆలయ ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలించిన డిఈఈ



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామంలో ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని నిర్మాణ పనులను సోమవారం దేవా దాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఉమ్మడి ప్రకాశం నెల్లూరు,గుంటూరు జిల్లాలు) సిహెచ్.శ్రీనివా సరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముందుగా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం యొక్క ప్రహరీ గోడ నిర్మాణ పనులకు మార్కి ంగ్ తదితర పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వాసు, అద్దంకి ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు కరిముల్లా మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం



రేపల్లే, మేజర్‌న్యూస్: దేశానికి రైతులు వెన్నెముక అని రైతు లేనిది మానవుడి జీవితం ఆహారానికి అలమటించడమేనని పాఠశాల ప్రిన్సిపాల్ టి రామాంజనేయులు అన్నారు సోమవారం జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పాఠశాల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 58 శాతం మందికి వ్యవసాయ ఉపాధి కల్పిస్తుందని రైతులు అహర్నిశలు కష్టపడితే తప్ప మానవులకి అన్నం దొరకదని అన్నారు అనంతరం విద్యార్థులు రైతులు వేషధారణలో అందర్నీ ఆకట్టుకున్నాయి అనంతరం రైతులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏఓ రవి, పాఠశాల డీన్ కెవి శ్రీనివాసరావు, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు దీపాలంకరణలో చర్చిలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: క్రిస్మస్ పండుగ కు చర్చిలు నూతన శోభను నంతరించుకుంటున్నాయి క్రైస్తవులకు అతి ముఖ్యమైన పెద్ద పండుగ అయిన క్రిస్మస్ పర్వదినానికి చర్చిలకు రంగులు వేసి నూతన డెకరేషన్లతో,విద్యుత్ దీపాలతో అలంకరించి పండుగకు ముస్తాబ్ చేస్తారు,క్రిస్మస్ రోజు జరిగే ప్రత్యేక ప్రార్థనల కోసం చర్చిలను శుభయమానంగా అలంకారం చేసి పండుగలకు సిద్ధం చేస్తున్నారు. ప్రధానంగా వేమూరు పరిసర ప్రాంతాల్లో లూధరన్,సాల్వేషన్ ఆర్మీ, తెలుగు బాప్టిస్ట్ ఎల్ ఈ ఎఫ్ సంఘాల చర్చిలు ప్రధానంగా ఉంటాయి.అందుకు సంబంధించి చర్చల అలంకరణ కోసం ఆయా సంఘాలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## వాలిచర్లలో రెవెన్యూ సదస్సు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల పంచాయతీలో సోమ వారం రెవెన్యూ సదస్సు తహసిల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం వచ్చిన అర్జీలు 48ఆన్లైన్ కొరకు-30 ఇతరుల పేరు తొలగించుటకు -2, పోర్టింగ్ కొరకు 2, వ్యవసాయ భూమి కొరకు 2, నివేశ స్థలం కొరకు 2, పట్టాదారు పాస్ పుస్తకం కొరకు 4, రికార్డ్ విచారణ నిమిత్తం 1, డిస్ప్యూట్ రిజిస్టర్ నుంచి తొలగించుటకు 2, డిస్ప్యూట్ రిజిస్టర్ నందు నమోదు కొరకు 1, క్లాసిఫికేషన్ మార్పు కొరకు2, దేవాదాయ శాఖ వారి అర్జీ 1 వచ్చాయి. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి రోజేష్, గ్రామ సర్వే అధికారి రాజశేఖర్, బాల కృష్ణయ్య, దేవాదాయ శాఖ ఇఓ శంకర్, సర్పంచ్ కత్తి యోబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా 'నాయుడుపాలెం'





పులలచెరువు, మేజర్‌న్యూస్: ఒకప్పుడు అస్తవ్యస్తంగా ఉన్న గ్రామం నేడు అభివృద్ధిలో పరవళ్లు తొక్కుతున్నది. ప్రభుత్వం ఏదైనా గ్రామంలో ఒక్కో అభివృద్ధి పనిని పూర్తి చేసుకుని చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తు న్నది. స్వచ్ఛతకు అభివృద్ధికి పుట్టినిళ్లల నిలిచింది. గతంలో సర్పంచ్‌లు ఎంతో మంది చేశారు. కానీ గ్రామంలో అభివృద్ధి ఎక్కడ కూడా జరగలేదు. నేడు నాయుడుపాలెం గ్రామం రూపురేఖలు మారి కొత్తందాలను సంతరించు కున్నది. పది సంవత్సరాలలో గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలు కన్పిస్తున్నాయి. ఊహించని అభివృద్ధి జరుగడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో ప్రజలు నిత్యం నడిచే దారులు బురదతో గుంతలతో ఉన్నవాటిని గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్లను రూ. రెండు కోట్ల యాభై లక్షలతో నిర్మించారు. ఏ వీధి చూసినా పరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. గ్రామంలో మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా నిలువ ఉండకుండా దాదాపు ఒక రూ.1 కోటి యాభై లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా రూ. 14 లక్షలతో కుళాయిలు ఏర్పాటుతో తాగునీటి సరఫరా అవుతుండడంతో నీటి కష్టాలు తప్పాయి.ఎస్సి పాలెం స్మశాన వాటిక వెల్లె దారి నాలుగు దశాబ్దాలుగా ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ముళ్ళచెట్లు,రాళ్ళు, గుంతలతో ఉండేది. ఎవరైనా చని పోతే పడే మోయటానికి కూడా దారి సరిగా ఉండేది కాదు సమస్యను గుర్తించి అప్పటి మంత్రి ఆదిమూలపు సురేష్ సహకారంతో 15 లక్షలతో సిమెంట్ రోడ్డు,స్మశానం చుట్టూ రూ.ఐదు లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మించి స్మశానం లో ముళ్ల కంప చెట్లను తొలగించి ఎస్సీల సమస్యను తీర్చాడు. అలాగే గ్రామంలో తన సొంత స్థలం ప్రభుత్వ భవనాలకు ఇచ్చి 80 లక్షలతో గ్రామ సచివాల యం, రైతు భరోసా కేంద్రం,హెల్త్ సెంటర్‌లను నిర్మించా డు. నాయుడు పాలెం నుంచి సంఘం తండా, త్రిపురాంతకం వెల్లె రోడ్డును రూ.80లక్షలతో డబల్ బిఎమ్ రోడ్డును వేయిం చాడు. మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాడు. పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఏదైనా గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనులు చేసి గ్రామాన్ని అభివృద్ధి చెందిన గ్రామంగా నిలిపాడు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫీస్ సింగరకొండ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం వేడుకలు అద్దంకి పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రోటరీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ చరణ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారతదేశ 5 వ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ చౌదరీ చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా డిసెంబర్ 23వ తేదీన 'జాతీయ రైతు దినోత్సవం'గా భారత ప్రభుత్వం జరుపుకుంటున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వాలు ఇంకా బాగా చేసి రైతుని ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండిస్తున్న గోవాడ రైతు నరిశెట్టి రమేష్ ని శాలువా,నూతన వస్త్రములతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో, రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, షేక్ మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, అద్దంకి లేవిప్రసాద్, డాక్టర్ ఉబ్బా దేవపాలన, పసుపులేటి ఆంజనేయులు, కాకర్ల వెంకటేశ్వర్లు, ఊటుకూరు రామకోటేశ్వరావు, పువ్వాడ రామకోటేశ్వరావు, చామర్తి గురుశేఖర్, అంజాద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి: డిఎస్పీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: హెల్మెట్ ధరించి ఉంటే ప్రమాదం జరిగినప్పుడు మీ ప్రాణాలను కాపాడుతుంది అని రేపల్లె డిఎస్పి ఆవల శ్రీనివాసరావు అన్నారు.బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు సోమవారం చెరుకుపల్లిలో హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. హెల్మెట్ లేకుండా రహదారులపై వాహనాలు నడిపితే జరిమానా విధిస్తామని తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోమని హైకోర్టు, సుప్రీంకోర్టు లు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాయన్నారు. హెల్మెట్ వాడకంపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలలో మృతి చెందితే ఆ కుటుంబాలు చిన్నాభిన్నం అవుతా యని,ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, చెరుకుపల్లి ఎస్ఐ అనిల్ కుమార్, నిజాంపట్నం ఎస్ఐ తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# గేమ్స్, స్పోర్ట్స్‌లో సెయింట్ ఆన్స్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెలలో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలను ప్రకాశం జిల్లా స్థాయిలో డిఏ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయిలో వివిధ కళాశాల నుండి విద్యార్థులు పాల్గొనగా సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ చీరాల ప్రభంజనం సృష్టించిందని కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ అండ్ డబుల్స్ విన్నర్లుగా నిలిచి జనవరిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందున కళాశాల సెక్రెటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ కబడ్డీలో 11 జట్లు, వాలీబాల్‌లో 15 జట్లు, షటిల్ బ్యాడ్మింటన్‌లో 9 చెట్లు పాల్గొనగా సెయింట్ ఆన్స్ విన్నర్‌గా నిలిచిందన్నారు. అలాగే 300 మీటర్స్ రన్నింగ్ రేస్‌లో ఎన్.శ్రీకర్ ప్రసాద్ విన్నర్‌గా నిలిచాడన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణ మూర్తి, వివిధ విభాగాధి పతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## కార్లు తనిఖీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డులో కార్లు బైకులను ఆటోలను తనిఖీ నిర్వహించిన ఎస్సై కె.మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హటోలలో పరిమితిని మించి ప్రయాణికులు ఎక్కించుకోవటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నా య న్నారు. అలాగే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని బండి పత్రాలు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవాలని అన్నా రు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపా లని అన్నారు. అనంతరం ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశానవాటిక అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గార్లపేట రహదారిలో గల హిందూ స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం పరిశీలించారు. హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి కమిటీ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి ప్రభుత్వ పరంగా సహకారం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిటీ సభ్యులు ఎస్‌వి గోవర్ధన్ రెడ్డి ,ముత్యాల శ్రీనివాసులు రెడ్డి, మహేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

## వితంతువులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెలమవారిపాలెంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రేస్ చారిటబుల్ పబ్లిక్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వితంతువులు, వృద్ధులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ పఠాన్‌బాషాపాల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు తన బోధనలో ప్రకటించిన విధంగా దీనులను, అనాధలను ఆశ్రయం కల్పించి, ఆదరించిన రీతిగా క్రీస్తు ఇష్టమైన రీతిగా తమ ట్రస్టీ తరపున దుప్పట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నలగడ్డ గోపి మృతిపట్ల మంత్రి గొట్టిపాటి సంతాపం

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని ధేనువకొండ గ్రామ తెదేపా నేత జొన్నలగడ్డ గోపి గుండెపోటుతో సోమవారం హఠాన్మరణం చెందాడు. గోపి మరణ వార్త విని దిగ్భ్రాంతికి లోనయ్యానని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తన అనుచరునిగా గొట్టిపాటి కుటుంబ శ్రేయోభిలాషిగా గోపి ఉండేవారని అన్నారు. గోపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## శబరిమల యాత్రలో మన్నేపల్లి బ్రదర్స్ మిత్రబృందం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన మన్నేపల్లి రవికుమార్ సురేష్ బ్రదర్స్ మిత్రబృందం ఆదివారం ఇరుముడులు కట్టించుకుని శబరిమల యాత్రకు బయలుదేరి సోమవారం తమిళనాడులోని భవానీ దేవస్థాన, ఫలణి సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్పస్వామి మాలధారణ స్వాములు,పలువురు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

పొదిలి, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగ సందర్భంగా పొదిలి నగర పంచాయితిలోని ఎస్టీ కాలని ఎంపీపీ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న బి బుజ్జిబాబు పదిమంది విద్యార్థిని, విద్యార్థులకు దుస్తులను ఉచితంగా అందజేశారు. ఈ దుస్తులను మండల విద్యాశాఖధికారి ఎం.శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా బహుకరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు బుజ్జిబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు వై.కిరణ్మయి,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్‌ఎస్‌ఎస్సీ మెటీరియల్ పంపిణీ



పొదిలి, మేజర్‌న్యూస్: యుటిఎఫ్ ఆధ్వర్యంలో అందించిన ఎస్ఎస్సి మెటీరియల్‌ను విద్యార్థినిలకు మానవత సంస్థ అధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వరరావు, కన్వీనర్ కల్లం సుబ్బారెడ్డి మండల విద్యాశాఖధికారి ఎం శ్రీనివాసరెడ్డిలు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోయు టిఎఫ్ పొదిలి మండల ప్రధాన కార్యదర్శి గాలిముట్టి రమేష్, ప్రధానోపాధ్యాయులు ఎన్ వి ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ఉచితంగా పంపిణి చేసిన ఉపాధ్యాయులు గాలిముట్టి రమేష్‌కి కృతజ్ఞతలు తెలియచేశారు.

## మెప్మా ఆఫీసులో సెమీక్రిస్మస్ వేడుకలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మెప్మా ఆఫీస్ ప్రాంగణంలో సోమవారం సెమీక్రిస్మస్ వేడుకలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌చే గీతా లాపన చేపించి, చిన్నారులచే నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెమీ క్రిస్మస్ కేకు కట్ చేసే కార్యక్రమంలో చీమకుర్తి పట్టణ టిడిపి నాయకులు గొల్లపూడి సుబ్బారావు, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి రాంబాబు, జనసేన నాయకులు దరిమడుగు నాగరాజు, కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజని, సంతనూతలపాడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గంగుల పార్వతి, అవనిగడ్డ శేషారావు, జనసేన ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య, కర్ణా ప్రసాద్, మెప్మా సిఎంఎం ఫణి కుమారి, సిఓ రాజేశ్వరి,డీఈవో ఆలూరి చిరంజీవి,పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రమణమ్మ, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## 28న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు. కావున సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పంచాయతీ సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు అందరూ వారి శాఖల ప్రగతి నివేదికతో పాటు సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావలసిందిగా ఎంపీడీవో రాఘవేంద్ర కోరారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

### విద్యార్థుల చదువులకు తన వంతు సహారం అందిస్తాం

### విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో డా. చాపల వంశీకృష్ణ

కొత్తపట్నం, ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహాకారాలు వెల్లప్పుడు ఉంటుందని శ్రీరామ్ సూపర్ స్పెషాలటీ వైద్యశాల అధినేత డా. చాపల వంశీకృష్ణ అన్నారు. కొత్తపట్నం గ్రామంలో విద్యాభివృద్ధికి 2015 నుండి వివిధ విద్యా సంబంధిత కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. సోమవారం సాయంత్రం కొత్తపట్నం హైస్కూల్ ప్రధానాచార్యులు ఎం. శ్రీదేవి అధ్యక్షతన విద్యార్థులను చదువులో ప్రోత్సహించడం కోసం వివిధ బహుమతులు అందజేయడం జరిగింది. గత విద్యా సంవత్సరంలో 3 నుండి 10వ తరగతి వరకు ప్రతి క్లాస్ నుండి మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు 'ఉత్తమ ప్రతిభ' అవార్డులు, బడి మానెయ్యకుండా అత్యధిక హాజరు సాధించిన విద్యార్థులకు 'ఉత్తమ విద్యార్థి' అవార్డులను ప్రముఖ గర్భిణీ స్త్రీల వైద్యులు డాక్టర్ చాపల శాంత కుమారి, కీళ్ల మార్పిడి వైద్యులు డాక్టర్ వంశీ కృష్ణ అందజేశారు. విద్యార్థులను అను నిత్యం వినూత్న కార్యక్రమాల



ద్వారా ప్రోత్సహిస్తున్న గణిత ఉపాధ్యాయుడు సిహెచ్ కోటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ముందుగా విద్యార్థులకు చదువుఆవశ్యకతను తెలియజేసి అవగాహన కల్పించడం కొరకు మ్యాజిక్ షో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, శ్రీరామ్ హాస్పిటల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, ఖాసిం సైదా, శ్యామ్‌కుమార్, గోపి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: ఎక్సైజ్ సిఐ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం లక్ష్యంగా అందరూ కృషి చేయాలని చీమకుర్తి ఎక్సైజ్ ఎం సుకన్య పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఒంగోలు ఆదేశాలు మేరకు చీమకుర్తి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. సుకన్య, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్ నగేష్, వారి సిబ్బంది తో కలిసి మండలంలోని ఎల్లయ్య నగర్ పరిధిలో గ్రానైట్ ఫ్యాక్టర్ నందు నివాసం ఉండే గ్రానైట్ వర్కర్స్ కు గంజాయి మరియు డ్రగ్స్ వినియోగం వల్ల కలుగు నష్టాలు మరియు వారు తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ సుకన్య మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాల వినియోగానికి ప్రజలందరూ దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ సేవిస్తున్న వారి వివరాలు తెలిపిన ఎడల, తెలిపిన వారి వారి పేరు వివరాలు గోపయ్యంగా ఉంచబడ తాయని, గంజాయి మరియు డ్రగ్స్ అమ్మినా, సేవించిన వారిపై కఠిన మైన చర్యలు తీసుకొనడం జరుగుతుందని ఎక్సైస్ సీఐ సుకన్య తెలిపారు.

## శ్రీ అమీన్‌పీర్ దర్గా 49వ గంధ మహోత్సవ ఆహ్వానం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జాండ్రపేట శ్రీ దాదా అమీర్ పీర్ దర్గా నందు 26వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటల నుండి శ్రీ దాదా అమీర్ పీర్ స్వాముల '49వ గంధ మహోత్సవం' ప్రారంభం అవుతున్న సందర్భంగా సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా దర్గా నిర్వాహకులు కోరారు. 26 తేదీ 6 గంటలకు గంధ మహోత్సవం,27వ తేదీ శుక్రవారం సాయంత్రం 7గంటలకు 'అఖండ దీపారాధన', 28వ తేదీ చివరి రోజైనా శనివారం ఉదయం ఎనిమిది గంటలకు "తెహలీల్ ఫా తెహా "కార్యక్రమం స్వాముల వారిచే జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమమునకు అందరూ ఆహ్వానితులేనని, ఈకార్యక్రమాన్ని తిలకించి ఆధ్యా త్మిక విశిష్టతను



పెంపొందించుకోవాలని కోరుతూ, భక్తుల సౌకర్యార్థం భోజన వసతి, ఉచిత మెడికల్ క్యాంపు కూడా నిర్వహిస్తున్నట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్‌బాషా, ఆలీఖాన్, వలీఖాన్, శివయ్య, ఇమాం బుడే, అహ్మద్ ఖాన్, మస్తాన్ షరీఫ్, కొండలు, కలేషా తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌అండ్‌బి రోడ్డును పరిశీలించిన సానికొమ్ము తిరుపతిరెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమంతుని పాడు గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డును మండలపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పరిశీలించి సిమెంట్ రోడ్ కొరకు రోడ్డు సర్వే చేస్తున్న కాంట్రాక్టర్ మండల సర్వేయర్ మార్కింగ్ ఇవ్వడం జరుగుతున్నది. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ కొరకు అధికారులు, ప్రజలతో మాట్లాడి రోడ్డు కొరకు మార్కింగ్ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మురహరి నరసయ్య, తాతిరెడ్డి వీరనారా యణరెడ్డి, ఉడుముల సుబ్బారెడ్డి, గంటా రవీంద్రారెడ్డి, కత్తి తిరుపాలు ఎక్కంటి పోలి రెడ్డి దుగ్గంపూడి అంకిరెడ్డి, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీఆర్వోల సంఘ అధ్యక్షులుగా శ్రీనివాసులు ఏకగ్రీవం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల వీఆర్వోల సంఘ అధ్యక్షులుగా రుద్రవరం వీఆర్వో ఎం. శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీఆర్వోల సంఘ మండల కార్యదర్శిగా మంగమూరు విఆర్వో ఎస్.వినోద్ కుమార్, కోశాధికారిగా చిలకపాడు విఆర్‌ఓ కె.హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా పెర్ణమిట్ట వీఆర్వో కే.జాలయ్య, ఉప కార్యదర్శిగా గురువారెడ్డి పాలెం విఆర్‌ఓ పి.రామాంజనేయులు, ఈసీ మెంబర్లుగా పి.మధు, సంతనూతలపాడు రెండవ విఆర్‌ఓ దాసరి శ్రీనివాసులు లను ఈ మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈఎన్నిక కార్యక్రమాన్ని వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.ఆదిరెడ్డి, జిల్లా వీఆర్వోల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.వెంకటస్వామి, వీఆర్వో వెన్నెల తదితరులు పర్యవేక్షించారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొనిదెన గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని ఎస్‌బి కానిస్టేబుల్ సమాచారంతో బల్లికురవ ఎస్సై జివీ చౌదరి తన సిబ్బందితో వెళ్లి సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న, రూ.9070నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై జివీ చౌదరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల ఖోఖో జట్టు ఎంపిక

పంగులూరు, మేజర్‌న్యూస్: ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు తమిళనాడులోని తిరువూరులో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో టోర్నమెంట్ కు వెళ్లే ఆంధ్రకేసరి యూనివర్సిటీ ప్రకాశం జిల్లా ఒంగోలు పురుషుల జట్టుకు సోమవారం దగ్గుబాటి చెంచురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎస్‌ఆర్‌ఆర్ ఖో ఖో అకాడమీ ప్రాంగణం లో క్రీడా కారులు ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో ప్రకా శం జిల్లా డిగ్రీ కళాశాలలో, బిపి ఈ డి కళాశాల నుండి 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో 15 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దేవి వరప్రసాద్ అబ్జర్వర్‌గా, డాక్టర్ సాయి సురేష్ సెలక్షన్ కమిటీ మెంబర్‌గా పాల్గొని జట్టును ఎంపిక చేశారు. ఈ ఎంపిక కార్యక్రమంలో దగ్గుబాటి చెంచు రామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చిలుకూరి శ్రీధర్‌రావు, ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకా డమీ డైరెక్టర్, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆవిర్భావం తరువాత మొట్ట మొదటి సారిగా ఖోఖో జట్టును పంపుతున్నామని యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, రిజిస్టార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తెలిపారు. వీరికి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జట్టు ఈనెల 26వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని తిరు పుతూరు యూనివర్సిటీకి బయలుదేరి వెళుతుందనీ తెలిపారు.



**పోటీలలో పాల్గొనే ఆంధ్రకేసరి యూనివర్సిటీ పురుషుల జట్టు వివరాలు**

పొదిలి లోని వివేకానంద బిపిఈడి కాలేజీకి చెందిన జి ఎన్ వి శ్రీను, ఎస్ కే. అహ్మద్, ఏ. వీరాంజనేయులు, కే.రామ్మోహన్, యు.గణేష్, సింగరాయకొండలోని సిద్ధమూర్తి బిపి ఈడి కాలేజీకి చెందిన బి.లక్ష్మీ నారాయణ, ఇంకొల్లులోని దగ్గుబాటి చెంచురామయ్య మెమోరియల్ డిగ్రీ కాలేజీకి చెందిన పి. గోపి, ఎం. ప్రసాద్, వై. సుధీర్, కే. వెంకటరావు, ఎన్. శాలెం రాజు, జె.వినయ్, ఐ.ఏలియా, వి.సిద్ధుప్రసాద్, ఎం. మంత్రునాయక్‌లు పాల్గొంటారని తెలిపారు.

# భూమి ప్రకంపనలపై ఆందోళన వద్దు

## భూ ప్రకంపణలపై నివేదిక ఇవ్వాలి - కలెక్టర్, ఎన్‌జిఆర్ఐ అధికారులతో మాట్లాడిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: గత మూడు రోజులుగా దర్శి నియోజకవర్గంలో ముండ్లమూరు, తాళ్లూరు మండలాలలో స్వల్ప భూ ప్రకంపనలు చూస్తున్నాం. అయితే దీనిపై దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోమవారం దర్శిలోని ఆమె నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముండ్లమూరు ఇంచార్జ్ ఎమ్మార్వో డిటి శ్రీకాంత్‌కి తక్షణమే ఈ భూ ప్రకంపనలపై నివేదిక ఇవ్వాలని కోరారు. డాక్టర్ లక్ష్మితో పాటు దర్శి డిఎస్పి లక్ష్మీ నారాయణ, సీఐ రామారావు, తాళ్లూరు ఎస్సై మల్లిఖార్జున తదితర అధికార బృందంతో ప్రకంపనలపై చర్చించారు. అధికారులతో కలిసి నేషనల్ జియోగ్రాఫిక్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్ అధికారులతో ఫోను ద్వారా సంప్రదింపులు జరిపారు. జరుగుతున్న ప్రకంపనల తీవ్రతను అధికారులకు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కూడా మాట్లాడారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు.

### అధికారులతో మాట్లాడిన మంత్రులు, గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు మండలంలో వరసగా మూడో రోజు కూడా భూ ప్రకంపణలు చోటు చేసుకున్నాయి. 10.30 కి భూమి స్వల్పంగా కంపించింది. మూడు రోజులు ఓకే సమయంలో భూమి కంపించటంతో ప్రజలు భయందోళనలకు గురవుతున్నారని చెప్పారు. ముండ్లమూరు, శంకరాపురం, పోలవరం, నూజిల్లపల్లి గ్రామాలలో భూ ప్రకంపణలు సోమవారం చోటు చేసుకున్నాయి. భూ ప్రకంపణలపై మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా బాల వీరంజనేయస్వామి, దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎన్.జి.ఆర్.ఐ, కలెక్టర్‌తో మాట్లాడారు. డిజస్టర్ మేనేజ్మెంట్ వారితో మాట్లాడాలని కోరారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. వాతావరణంలో మార్పులు వలన ఇటువంటి చోటు చేసుకుంటాయని అన్నారు.



## ప్రజలకు, ప్రభుత్వానికి వారధి 'సూర్య'

### 'సూర్య 2025' నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా 'నేటి దినపత్రిక సూర్య' తెలుగు పత్రిక ఉంటూ ప్రజాధారణ పొందడం ఎంతో ఆనందనీయమని మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. సూర్య -2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఒంగోలులోని ఆయన కార్యాలయంలో జిల్లా బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎం.శ్రీధర్ నేతృత్వంలో ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను పరిశీలించిన ఆయన భవిష్యత్తులో కూడా ఇదే ఒరవడితో సంచలనాల సంచికగా నిలవాలని మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రతినిధులు సురేష్, కోటయ్యలు ఉన్నారు.





# ప్రజల అర్జీలపై దృష్టి పెట్టాలి: 'మీ కోసం'లో కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఆర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వర రావులతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఆర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలన్నారు. ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. పై గ్రీవెన్స్‌లో వచ్చిన ఆర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 255 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు 'మీకోసం'కు 68 ఫిర్యాదులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదులపై అధిక దృష్టి సారించి భాదితులకు సత్వర న్యాయం అందేలా కృషి చేయాలని ఎస్పీ దామోదర్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంలో 68 ఫిర్యాదులు అందాయి. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ ఎన్. శ్రీకాంత్ బాబు, ఐటి కోర్ సిఐ సూర్యనారాయణ, ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## అమిత్‌షాను మంత్రివర్గం నుంచి ఉద్వాసన పలకాలని వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఇటీవల కాలంలో రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసి అగౌరపరిచినందుకు నిరసనగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు నేడు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేతృత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలదండ లేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. షేక్ సైదా మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని భారతజాతికి అంకితం చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవహేళన చేస్తూ, అవమానపరుస్తూ ఆధునిక ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంట్ సాక్షిగా రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా మాట్లాడటం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీపతి సతీష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు, పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది గోరంట్ల కోటేశ్వరరావు, పొదిలి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముల్లా జిల్లాని, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ నాయబ్ రసూల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతురాజు, కే నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు బయోమెట్రిక్ వేయాల్సిందే

## వంద శాతం హాజరు వేసేలా ప్రత్యేక దృష్టి సారించాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సచివాలయ సిబ్బంది అందరూ వంద శాతం బయోమెట్రిక్ హాజరు వేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, ఎంపిడిఓలను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, స్కూల్ టాయిలెట్స్ ఇన్స్పెక్షన్, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, హౌస్ ఇమేజ్, జియో కోఆర్డినేట్స్, ఎన్పీసీఐ లింక్, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్, గృహ నిర్మాణాల పురోగతిపై, గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య ఏర్పాట్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, ఎంఎస్ఎంఈకు సంబంధించిన సర్వే తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరూ వంద శాతం బయోమెట్రిక్ హాజరు వేసేలా ఎంపిడిఓలు, కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరుపై






ప్రతి రోజు మానిటరింగ్ చేయాలని, విధులుపట్ల ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తూ దీర్ఘకాలిక సెలవులు పెట్టిన వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్, ఎంపిడిఓలను, మునిసిపల్ కమీనర్లను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్‌తో జీతాలకు అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జడ్పి సిఈఓను ఆదేశించారు. సచివాలయం వారిగా 0-6 ఏళ్ల వయస్సు గల పిల్లల ఆధార్ అప్డేషన్ ప్రక్రియ వంద శాతం పూర్తి కావాలన్నారు. 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఎంతమందికి జనన ధృవీకరణ సర్టిఫికేట్ వున్నాయి, ఎంతమందికి లేవు డేటా తీసుకొని ఐసిడిఎస్ అధికారులను సమన్వయం చేసుకొని జనన ధృవీకరణ సర్టిఫికేట్ లేని పిల్లలకు జనన దృవీకరణ సర్టిఫికేట్ ఇప్పించేలా ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్కూల్ టాయిలెట్స్ పరిశీలన లక్ష్యం మేరకు వంద శాతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సిఈఓ చిరంజీవి, ఆర్.డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖాదికారి శ్రీనివాసరావు, సిపిఓ వేంకటేశ్వర రావు, ఐసిడిఎస్ పిడి హేన సుజన, మెప్మా పిడి రవి కుమార్ పాల్గొనగా క్షేత్రస్థాయి నుండి కమీషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓ పిఆర్డిలు, ఎపిఓ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో ఏరువాక డి ఏ ఏ టి టి సి బాపట్ల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయనికి సంబంధించి జీవామృతం తయారు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. జీవామృతం కలిపే మిశ్రమాన్ని చూపించారు రైతు సునీల్ కు. కళాశాల విద్యార్థులు భాగ్యస్వామ్య గ్రామీణ అంచనా అనే కార్యక్రమం ప్రభుత్వేతర సంస్థలు అంతర్జాతీయ అభివృద్ధిలో పాలుపంచుకున్న ఇతర ఏజెన్సీలు ఉపయోగించే విధానం తెలియజేశారు. వాటిలో ముఖ్య స్తంభాల యొక్క ప్రాముఖ్యతను గ్రామంలో పద్ధతులు వైఖరులు భాగస్వామ్యం అయితే పిఆర్‌ఏ అనేది రెట్టింపు ప్రణాళిక మాత్రమే కాకుండా అమలు చేయడం పర్యవేక్షణ మూల్యంలో కూడా వర్తింపబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రైతులు, సైంటిస్టులు డాక్టర్ ఎం ఉష, డాక్టర్ ఆర్ బాలగంగాధర్ పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి: సీఐ ఆర్.అహ్మద్ జానీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలామంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని పట్టణ సీఐ అన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు సోమవారం వాహనదారులకు హెల్మెట్ వాడుట వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ బాపట్ల పోలీస్ స్టేషన్ వద్ద నుండి ప్రధాన రహదారుల్లో పోలీస్ సిబ్బంది హెల్మెట్ ధరించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 28, 29 తేదీల్లో కారుమంచిలో ఉత్సవాలను జయప్రదం చేయాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమంచి గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగు శ్రీ అనంత కోదండ రామస్వామి దేవస్థానం, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఈనెల 28, 29వ తేదీలలో జరుగు ఉత్సవాలను జయప్రదం చేయాలని దేవాలయ నిర్వాహకులు ఒక ప్రకటన తెలిపారు. ఈనెల 28న శనివారం శ్రీ అనంత కోదండ రామస్వామి ఆలయం నందు ఉదయం ఏడు గంటలకు వేద స్వస్తి, మంగళ వాయిద్యములతో ఆలయ ప్రవేశం,తదుపరి గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, ప్రసన్నాంజనేయ స్వామి వారికి ఆకు పూజ( చక్కెర పూజ) అనంతరం సీతారామ కళ్యాణం, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 6:30 గంటలకు సాయం పూజ, రామనామ భజన, కుంభ హారతి, నీరాజనం, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరుగును అని తెలిపారు. ఈనెల 29న ఆదివారం కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయమునందు ఉదయం ఏడు గంటలకు వేద స్వస్తి, మంగళ వాయిద్యములతో ఆలయ ప్రవేశం జరుగును అని తెలిపారు. తదుపరి వరుసుగా గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం,సామూహిక లలిత సహస్రనామ పారాయణ కుంకుమార్చన, నీరాజనం, మంత్రపుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారుమంచి గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని రెండు రోజుల ఉత్సవాలను జయప్రదం చేయాలని దేవాలయ కార్య నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి: సిపిఐ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం ప్రతి మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్.బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం నందు సిపిఐ పార్టీ బి కే యం సంయుక్త పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేబీ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల క్షేత్రస్థాయిలో పరిష్కారం జరగక బాపట్ల జిల్లా కేంద్రం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వస్తున్న అర్జీదారులకు సరైన బస్సు సౌకర్యం సమయానికి లేనందున పల్లెల నుండి మండలాలకు వచ్చి అక్కడనుండి పట్టణాలకు వచ్చి జిల్లా కేంద్రానికి రావాల్సి వస్తుందని సరైన బస్సు సౌకర్యం లేక ఆలస్యం అవుతుందని ఒక్క సమస్య పరిష్కారానికి నాలుగు పర్యాయాలు రావాల్సి వస్తుందని, అదే మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం ఉదయం 6 గంటలకు కల్పించినట్లయితే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చి అర్జీలు ఇచ్చుటకు వీలవుతుందని సరైన బస్సు సౌకర్యం లేక ఆలస్యమై కార్యక్రమానికి అందుకోలేకపోతున్నామని వారి గోడు ఆలకించి బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని కనీసం ప్రతి సోమవారం అయినా బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి తుమ్మల పూర్ణ చంద్రశేఖర్, బల్లికురవ మండల కార్యదర్శి గెల్ల వెంకటప్పయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు వల్లేపు నరసింహం, కొనిదెన శీను తదితరులు పాల్గొన్నారు.

# పశుగ్రాస పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: వంద శాతం సబ్సిడీతో అందచేసే పశుగ్రాస పదకాలను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జెడిఏ బేబిరాణి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఉప్పుగుండూరులో రైతులతో సమావేశం నిర్వహించారు ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ పాడిపరిశ్రమ పై రైతులు శ్రద్ధచూపాలన్నారు పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సహం కల్పిస్తుందన్నారు. బోరు ఉండి అరఎకరం వరకు పశుగ్రాసం అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు. ఈ సందర్బంగా రైతులు ఇక్కడ అంతా బావులే ఆదారం తెలపడంతో దానిపై ప్రభూత్వం దృష్టికి తీసుకువెళ్ళి పశూగ్రాసంకు మంజూరై విధంగా చూస్తామన్నారు. పశువుల్లో వచ్చే వ్యాదూలపట్ల ఎప్పటికప్పుడు తగుశ్రద్దలు తీసుకోవడం వలన పశవులకు ఎటువంటి ప్రాణహని జరగకుండా గత మూడు సంవత్సరాల నుండి తగినజాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాల వైద్యాధికారిణి జాస్మిన్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. మీ కుటుంబాన్ని రక్షించుకోండి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మనిషి జీవితంలో ఎన్నో సాధించవచ్చు అలా అంటూ ప్రాణాలను చూస్తూ చూస్తూ పోగొట్టుకోకండి అంటూ సింగరాయకొండ సిఐ చావా హజరతయ్యా పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జరుగుమల్లి ఎస్సై బి.మహేంద్ర ఆధ్వర్యంలో వాహనదాలకు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంకు సింగరాయకొండ సిఐ చావా హజరతయ్యా ముఖ్యమంత్రిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహన చోదకులు తప్పనిసరిగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెంట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలి అన్నారు ప్రమాదాలు జరిగేటప్పుడు హెల్మెంట్ ధరించడం వల్ల తలకు దెబ్బ తగలకుండా ప్రాణాలను కాపాడుతుంది అన్నారు. డ్రైవర్ వాహనాలు నడిపేటప్పుడు టేప్ రికార్డులు వేయరాదు డ్రైవర్ సీటు ఇరు పక్కన ఎటువంటి పరిస్థితిలో ప్రయాణికులు ఎక్కించుకోరాదు అలా చేస్తే ఆటోలను సీజ్ చేస్తాం అటువంటి ఆటోలు ఈ రూటున తిరగనివ్వము ఆలోచించండి చెప్పింది వినండి. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమిత్‌షా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని ఎంపీటీసీ లింగంగుంట్ల రాములు డిమాండ్ చేశారు. దళితుల వెనుకబాటుతనాన్ని, అంటరానితనాన్ని తీవ్రంగా ప్రశ్నించి, తన జీవితాన్ని బడుగు, బలహీన వర్గాలకు అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని తెలి పారు. అమిత్ షా అంబేద్కర్‌ను తక్కువ చేస్తూ వ్యాఖ్యలు చేయడం, వాటిని ప్రధానమంత్రి మోడీ సమర్థించ డాన్ని ఖండించారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ ప్రజలను ఎలా పాలించాలోనన్న సమానత్వ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకు వచ్చింది అంబేద్కర్ అనే విష యాన్ని గుర్తుంచుకో వాలన్నారు. బీజేపీ అధికారం లోకి వచ్చాక దళితులు, గిరిజనుల్లో అభద్రతా భావం పెరిగింద న్నారు. కులం, మతం పేరుతో ప్రజలను వర్గీకరిస్తుం దని చెప్పారు. అంబేద్కర్ దళిత హక్కులు, అంటరానితనం నిర్మూలన కోసం పోరాడిన విషయాన్ని ప్రస్తావించారు. దేశ ప్రజలకు ఓ రాజ్యాంగం ఉందని, దీనిలో సమానత్వ ప్రతిపాదనలు అనేకం ఉన్నా యని వెల్లడించారు. అటువంటి అంబేద్కర్‌ను అవమాని ంచడం అమిత్ షా దురహంకారానికి నిదర్శనంగా పేర్కొన్నారు.

# ఘనంగా ఈమని రాఘవయ్య వర్ధంతి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: డోలు విద్యలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఘనాపాటి కీర్తిశేషులు ఈమని రాఘవయ్య అని మద్దిపాడు గ్రామ మాజీ ఉప సర్పంచ్ గంగిశెట్టి నరసింహారావు అన్నారు. సోమవారం ఈమని రాఘవయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాకుమను సుబ్బారావు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో ఈమని రాఘవయ్య అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది మద్దిపాడుకు మంచి ఖ్యాతి సంపాదించారన్నారు. డోలు విద్యలో ఎంతో ఘనత సాధించారన్నారు. దేవరశెట్టి ఎల్లమంద మాట్లాడుతూ రాఘవయ్య డోలు విద్యతోపాటు కళా రంగంలో కూడా తన ప్రతిభ చూపారన్నారు. ఘంటా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ మని రాఘవయ్య డోలు విద్యలో పంజాబ్ కేసరిగా పేరు గడించారన్నారు. టీటీడీ దేవస్థానం ఆవరణంలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన ఘనత ఈమని రాఘవయ్యకు దక్కుతుందన్నారు. కరవది షేక్ మౌలా సాహెబ్ సమక్షంలో ఎన్నో కచేరీలు చేసి గండబేరండం బిరుదు గడించారన్నారు. ఈ కార్యక్రమంలో ఈమని వివేక్, బడితల వెంకటేశ్వర్లు, సుబ్బారావు, ఉండవల్లి సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూలులో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని భాష్యం స్కూల్ నందు ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు ప్రకాశం జిల్లా శ్రీకృష్ణ గణేష్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కెవి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీబీటీసీ చర్చ్ పాస్టర్ పీ.అమృత తేజ్ మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా పిల్లలు ఎంతో ప్రేమ అభిమానాలు కలిగి ఉండాలి అని దయా, జాలి క్షమాగుణం అలవర్చుకోవాలి అని తెలిపారు. అనంతరం విద్యార్థులు క్రీస్తు జననం నాటకమును ప్రదర్శించి అలాగే వివిధ వేషాధారణలతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిటిల్ ఛాంప్స్ ఇంచార్జ్ ఎన్.హేమ సుధా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూసమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భూసమస్యలు పరిష్కరించేందుకు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహశీల్దార్ కె.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఉప్పుగుండూరులో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవిన్యూసదస్సులను రైతులు సద్వినయోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులు తక్షణమే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా రైతులు పలు సమస్యలపై 46 అర్జీలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి పశు సంవర్ధకశాఖ జెడిఏ డాక్టరు బేబిరాణీ, సర్వేయరు రత్నాకర్, ఆర్ఐ రమేష్, ఎండోమెంట్ ఇఓ రజనీ, విఆర్ఓలు సుబ్బరామయ్య, ఎర్ర సుబ్బయ్య, శ్రీనివాసరావు, ప్రవీణ్, భాగ్యరావు, సచివాలయ సర్వేలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలు ఢీ

**- ఇరువురికి గాయలు**

దర్శి, మేజర్‌న్యూస్: ఎదురు ఎదురుగా వస్తున్నా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో ఇరువురుకి గాయాలు అయిన సంఘటన దర్శిలో సోమవారం చోటు చేసుకుంది. దర్శికి చెందిన శ్రీనివాసరావు రాజంపల్లి సమీపంలో తాను పనిచేసే పాల డయిరీకి ద్వి చక్ర వాహనంపై వెళుతుండగా పొదిలి నుండి శంకరాపురం వెళుతున్న నరేంద్ర ఇరువురు ఢీ కొన్నారు. ఈ సంఘటనలో శ్రీనివాసరావు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. నరేంద్రకు గాయలు అయ్యాయి. సమాచారం అందుకున్న దర్శి 108 సిబ్బంది పైలెట్ నరేష్ బాబు, ఈ.యం.టి గౌస్ బాషా సంఘటన స్థలానికి చేరుకొని దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే అన్నా



పాదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని దివ్యాంగులకు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి అన్న వెంకట రాంబాబు సోమవారం పాదిలి లోని తన కార్యాలయంలో దుస్తులు పంపిణీ చేశారు. పాదిలి, కొనకలమిట్ల విలేకరులకు దుస్తులు అందజేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని వీటిని పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కెవి రమణారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి , కల్లం సుబ్బారెడ్డి, జి శ్రీను, నూర్జహాన్ బేగం , రబ్బాని ఫిరోజ్, విలేకరులు తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యలపై 22అర్జీలు 10అర్జీలకు పరిష్కారం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని పెదారి కట్లలో సోమవారం తహసిల్దార్ ఎ.సురేష్ ఆధ్వర్యంలో గ్రామ రెవిన్యూ సదస్సు జరిగింది. భూ సమస్యలు పరిష్కరించాలని, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని 22 అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తహ సిల్దార్ సురేష్ మాట్లాడుతూ సదస్సు లో 10 సమస్యలను పరిష్కరించటం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామస్థాయిలో భూ సమస్యలు పరిష్కారానికి సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మీరు ఎలాంటి రుసుము చెల్లించన వసరం లేదని అర్జీదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహాదేవరెడ్డి, వీఆర్వో ఎం ఎన్ వి దిలీప్, జానయ్య, వివి సుబ్బారెడ్డి, సర్వేయర్ రాజశేఖర్, వి రవితేజ, టిడిపి నాయకులు తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,కుందూరు కాశిరెడ్డి, కనకం నరసింహారావు, బాపతి కృష్ణారెడ్డి,మూలే చన్నారెడ్డి, రాజాల నిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి



కంభం, మేజర్‌న్యూస్: వేగంగా వస్తున్న కారు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారుడు మరణించగా, బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి. కంభం ఎస్సై నరసింహారావు ప్రకారం కంభం ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్‌గా పనిచేస్తున్న ఎం.మరియదాసు (46) మనోజ్ అనే బాలుడిని తీసుకొని ద్విచక్ర వాహనంపై కంభంకు వస్తుండగా అర్ధవీడు నుంచి గుంటూరుకు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న ఓ ద్విచక్ర వాహన దారుడిని తప్పించే క్రమంలో మరో ద్విచక్ర వాహనంలో కంభం వైపు వస్తున్న మరియదాసు వాహనాన్ని బలంగా ఢీకొనడంతో మరియదాసుకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన మరియ దాసును కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు.కాగా బుధవారం జరగబోయే క్రిస్మస్ వేడుకలకు ఇంటిని డెకొరేషన్ చేసేందుకు కావలసిన వస్తువులను తీసుకునే క్రమంలో జరిగిన ఈ సంఘటనతో మరియదాసు కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరసింహారావు తెలిపారు.

# కలెక్టరేట్ లో సెమీ క్రిస్మస్ హై టీ వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: యేసుక్రీస్తు చూపిన బాటలో నడవాలని, లోక రక్షకుడైన యేసు క్రీస్తు జన్మించిన రోజును క్రిస్మస్ పర్వదినంగా ప్రపంచవ్యాప్తంగా ప్రేమ, అభిమానాలతో జరుపుకుంటారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకొని సోమవారం,సాయంత్రం కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, క్రైస్తవ మైనారిటీ ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల హై టీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు క్రిస్మస్ పండగ గొప్పదని, ఈ పండుగను అందరూ కుటుంబ సభ్యులందరితో కలిసి ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. ప్రపంచ మానవాళికి ప్రేమ, దయ, అహింసా మార్గాన్ని యేసుక్రీస్తు చూపారని ఆయన అన్నారు.మనకు చాలా మతాలు ఉన్నాయని, అన్ని మతాలు కూడా ఒకే పోలికను కలిగి ఉన్నదని, మనుషులందరూ మానవత్వాన్ని కోరుకుంటారని అన్నారు. ఇతర వ్యక్తుల పట్ల ప్రేమ దయ కలిగి ఉండాలని అన్నారు.అహింస మార్గాన్ని ఆచరించటం, ఇతరుల పట్ల హాని తలపెట్టకుండా ఉండటం, ధర్మాన్ని నువ్వు కాపాడితే అది నిన్ను కాపాడుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ, క్రైస్తవ మైనార్టీ ఆర్థిక సంస్థ అధికారి షేక్ మహబూబ్ షరీఫ్, జిల్లా అధికారులు, లూథరన్ పాస్టర్ రెవరెండ్ డా.వరబాబు, సాల్వేషన్ ఆర్మీ మేజర్ ఏసుదాసు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సాల్వేషన్ ఆర్మీ తరపున బాలికలు రారాజు పుట్టినాడు, మా కొరకే వచ్చినాడు రక్షకుడు యేసయ్య అంటూ నృత్య ప్రదర్శన చేశారు.

# యుటిఎఫ్ మండల అధ్యక్షుడు టి.వీ. నరసింహారావు మృతి



పంగులూరు, మేజర్‌న్యూస్: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పంగులూరు మండల శాఖ అధ్యక్షులు, రేణింగవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు తోట వెంకట నరసింహారావు (51) అనారోగ్యంతో సోమవారం ఉదయం మరణించారు. గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉంటున్న నరసింహారావు గత సోమవారం విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం కన్నుమూశారు. నరసింహారావు స్వగ్రామం కోరిసపాడు మండలం, రావినూతల గ్రామం . అక్కడ చదువుకుంటూనే చిన్నతనం నుండి వామపక్షవాది కేవిఎల్ కాంతారావు దగ్గర ట్యూషన్ చదివేవాడు. అప్పటినుండి వామపక్ష భావాలు వైపు ఆకర్షితుడై కమ్యూనిజం వైపు అడుగులు వేశాడు. కొంత కాలం పాటు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశాడు. ఉపాధ్యాయుడుగా ఉంటూనే అనేక కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. ఉపాధ్యాయ నాయకుడిగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు.

## ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు 31లోపు చెల్లించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 2023 -24 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు ఈనెల 23 నుండి 31వ తేదీ లోపు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ తరపున పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కె శివకుమార్ తెలిపారు. పదవ తరగతి కి ఒక్కొక్క సబ్జెక్టు కు వంద రూపాయలు, ఇంటర్మీడియట్‌కు 150 రూపాయలు ఒక్కొక్క సబ్జెక్టు కు చెల్లించాల్సి ఉంటుంది. 25 రూపాయలు అపరాధ రుసుముతో జనవరి 1 నుండి 4వ తేదీ వరకు చెల్లించాలి. జనవరి 5వ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు 50 రూపాయల అపరాధ రుసుముతో పరీక్ష చెల్లించే అవకాశం ప్రభుత్వం కల్పించింది. జిల్లాలోని కోఆర్డినేటర్ సెంటర్ వారు విద్యార్థులచే సకాలంలో పరీక్ష ఫీజు చెల్లించే విధంగా చూడాలని పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కే.శివకుమార్ తెలిపారు.

# 'మీకోసం'లో పరిరక్షణ కమిటీ వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు - జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రకాశం మార్కాపురంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసి నిర్మాణం కొనసాగిన మెడికల్ కళాశాలను రద్దు చేసి ప్రైవేట్ భాగస్వామ్యంలో ఏర్పాటు చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వ చర్యలు విరమించుకోవాలని మార్కాపురం మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మార్కాపురం రెవెన్యూ డివిజన్ ప్రాంతమైన గిద్దలూరు, ఎర్రగొండపాలెం మార్కాపురం నియోజకవర్గాలలో అత్యధికంగా చెంచు గిరిజనులు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు వైద్యానికి నోచుకోక ఇబ్బందులు పడే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి పూర్తికావస్తున్న నూతన మెడికల్ కళాశాలను రద్దు చేసి ప్రజల ఆశలపై నీళ్లు చల్లడం మంచిది కాదని వారు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ అందె నాసరయ్య, కో కన్వీనర్ డీకేఎం రఫీ, కమిటీ సభ్యులు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి. సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు జీ.వి కొండారెడ్డి, ఎంపీజె రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభలో ముందంజ పందిళ్ళపల్లి జడ్పీ హైస్కూల్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పందిళ్ళపల్లి నందు గత సంవత్సరం విద్యాపరంగా, సమ్మేటివ్ పరీక్షలకు ముందు క్రీడలలో వివిధ సృజనాత్మక కార్యక్రమాలలో ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యార్థులకు, రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారులకు బహుమతులు సన్మానం చేయు నిమిత్తం సోమవారం రొండా వేణుగోపాల్ రెడ్డి, రొండా రామకృష్ణారెడ్డి ట్రస్టు చైర్మన్ రొండా చిన్నమ్మాయి నేతృత్వంలో రొండా దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది. ఈ సభకు బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, వృద్ధాశ్రమ నిర్వాహకులు, సంఘ సేవ పరులు అయినటువంటి సత్రం మల్లేశ్వర రావు ముఖ్యఅతిథిగా విచ్చేసినారని, సభకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెడబలిమి శేఖర రావు అధ్యక్షత వహించి తెలిపారు. ఐ.ఐ.ఐ.టిలో సీట్లు సాధించిన విద్యార్థులకు, నేషనల్ మీన్స్ కం మెరిట్ టెస్ట్‌లో స్కాలర్షిప్ పొందుతున్న వారికి 40 వేల రూపాయల విలువైన నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. తరువాత సమ్మేటివ్ పరీక్షలకు ముందు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు, వివిధ క్రీడలలో ప్రతిభ చూపిన వారికి సర్టిఫికెట్లు బహుమతులు, మెడల్స్, ట్రోఫీలు అందజేయడం జరిగింది. చివరిగా ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ స్టడీస్ ఫోరం తరుపున రాష్ట్రస్థాయిలో సాంఘిక శాస్త్రంలో బెస్ట్ టీచర్ గా ఎన్నికైన ఉమ్మిటి వేణుగోపాలరావుని ట్రస్టు వారు, పూర్వ విద్యార్థులు శాలువాతో, జ్ఞాపికతో విజ్ఞేశ్వరుని విగ్రహంతో ఘనంగా సన్మానించగా, పూర్వ విద్యార్థుల సంఘం జాయింట్ సెక్రెటరీ రిటైర్డ్ ప్రొఫెసర్ కడెం రాముడు (పాండిచ్చేరి) తాంబూలం, పండ్లు, స్వీట్స్‌తోపాటు రూ.5వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారాయణ, ట్రస్టు తరపున వారి కుటుంబ సభ్యులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం అభివృద్ధి చేస్తాం



పంగులూరు, మేజర్‌న్యూస్: సింగరకొండ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి విశ్వబ్రహ్మణ సంఘీయులంతా వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం పట్ల శ్రీ సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం నకు నూతన అధ్యక్షుడు దంతనాల కనక రత్నాచారి , ప్రధాన కార్యదర్శి చింతల పూడి వీరయ్య కోశాధికారి పూసపాటి సాంబశివరావు విశ్వబ్రాహ్మణ సంఘీయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తమపై పూర్తి నమ్మకంతో అన్నదాన సత్ర ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన విశ్వబ్రాహ్మణులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరకొండ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం అభివృద్ధి కి పాటుపడతామన్నారు. విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచు కోవాలని కోరారు.

## భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

- తహశీల్దార్ మంజునాథరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులకు సంబంధించి భూసమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు, రైతులు రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని మండల తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని డిజిపేట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ పరిధిలో రైతుల భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు ప్రజలకు సంబంధించి భూసమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం మీభూమి మీహక్కుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా రైతులు తమ సమస్యలకు సంబంధించి సరైన పత్రాలు అందజేయాలని సక్రమంగా ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాథరెడ్డి, మాజీ ఎంపిటిసి గోదాసు జయరాములు, ఎంపిటిసి మిత్తికెల ప్రభావతి గురవయ్య, వీఆర్వో షేక్ ఖాజారఫీ, రెవెన్యూ సిబ్బంది, పలువురు నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.